# చిత్రం




ఆ వేళ పరంధామయ్యగారి మేడంతా హడావిడిగా ఉంది. ఆ మేడలోని వ్యక్తులందరినీ ఒకే ఒక సందేహం పీడించుకు తింటూంది. అది భానుమతి హఠాత్ ఆగమనం. వారం క్రితం వెళ్ళిన భాను అంత త్వరగా తిరిగి రావటం వారికి అంతుపట్టకుండా ఉంది.

భానుమతి పరంధామయ్య గారి మనుమడి భార్య. వారి వివాహం జరిగి అంతా ఆరు నెలలు కావస్తూంది. ఆ పెళ్ళి వెనక పెద్ద చరిత్ర ఉంది.

పరంధామయ్యగారు పాత తరపు మనిషి. ఎక్కువగా పరువు ప్రతిష్ఠలకు విలువ నిచ్చే వ్యక్తి. ఆయన హయాంలో ఆడంబరాలకూ, విలాసాలకూ లెక్క లేకుండా ఖర్చు పెట్టేవాడు. ఆయన అయిదుగురు కొడుకులకూ, కూతుళ్ళు నలుగురికీ పెళ్ళిళ్ళయ్యేసరికి సగం ఆస్తి హైగా తరిగిపోయింది. ఒక కూతురు తల చెడి పుట్టింట్లో చేరింది, ఇద్దరు పిల్లలతో. చిన్నకొడుకు తప్ప అందరు కొడుకులూ ఇక్కడే ఉంటున్నారు. పరంధామయ్యగారి మాట ప్రకారమే ఇంట్లో అందరూ నడుచుకుంటున్నారు ఇప్పటికీ. పెద్ద కొడుకు కొడుకు కృష్ణకీ, తలచెడిన కూతురు బిడ్డ శ్యామలకీ వివాహం జరగాలని చిన్నప్పుడే నిర్ణయించేశాడాయన. కృష్ణ ఇంటర్ అవగానే ఆయన వారి పెళ్ళి చేసేసే వాడే కానీ, ఇక ఎమ్. బి. బి. ఎస్. పూర్తయ్యే వరకూ చేసుకోనని కృష్ణ అనటంతో వాయిదా పడింది. కృష్ణ మెడిసిన్‌లో చేరేసరికి వారి ఆస్తి పాస్తులు అంతంత మాత్రంగా ఉన్నాయి. కూర్చుని తింటే కొండలయినా తరుగుతాయి మరి! అయితే పరంధామయ్యగారి మనుమడికి మెడిసిన్‌లో సీటొచ్చి చదవక పోవటం ఎంత అవమానకరం! అందుచేత ఆయన కృష్ణ కి విషయాలేవీ తెలియ నీయకుండా చదివించేశాడు. కృష్ణ మెడిసిన్ పూర్తి చేయగానే స్వంత ఊర్లోనే ప్రాక్టీస్ పెట్టేశాడు, తాతగారి అభిమతంపై.

కొన్నాళ్ళకి కృష్ణకి తెలిసిపోయింది తమ ఆస్తిపాస్తుల విషయం. తోటలు మిట్టా, పొలాలతోపాటు తమ మేడకూడా తాకట్టులో ఉందని తెలిసి నిర్ఘాంత పోయాడు. ఊరికే పడి తింటున్న చిన్నాన్నల మీదా, తండ్రి మీదా అసహ్యం వేసింది. లేనిపోని ఆడంబరాలకై ఆస్తి తగలేసిన తాతయ్య మీద కూడా కోపం ముంచు కొచ్చింది. పరంధామయ్యగారు కూడా ఈ విషయమై తీవ్రంగా ఆలోచిస్తున్నారు. త్వరలో బజార్న పడ నున్న పరువు ప్రతిష్ఠలను ఆపడ మెలా అన్నది ఆయన కో సమస్య అయింది. చిట్ట చివరకి ఆయన కో మెరుపులాంటి ఆలోచన వచ్చింది. ఆ ఆలోచన ఇంట్లో బహిరంగంగా తెలిపేసరికి అంతా తెల్ల బోయారు. అప్పులు తీర్చటంకోసం కృష్ణకి మంచి సంబంధం—కట్నం బాగా వచ్చేది చేయడం. ఇదీ ఆ ఆలోచన. తల చెడిన కూతురు ఏడ్చింది—'చిన్నప్ప ట్నుంచీ అనుకుని ఇప్పుడు నా కూతురికి అన్యాయం చేస్తావా, నాన్నా!' అని. కృష్ణ

**కొంగతి చంద్రావళి**

తల్లిమటుకు సంతోషించింది. శ్యామల కొయ్యబారిపోయింది.

మొదట గుసగుసలాడినా శ్యామలా, తల్లీ తప్ప ఇంట్లో అందరూ సంగ్రామంగా ఆమోదించారు ఈ ఆలోచన గొప్పదని. వారి అసహనం తీరటంకోసం కృష్ణని పావుగా వాడుకోక తప్పలేదు మరి. ముందుగా ఇదేదీ కృష్ణకి తెలియనివ్వకుండా అంతా దేశం మీద పడి మంచి డబ్బున్న అమ్మాయికోసం గాలించటం మొదలెట్టారు. చిట్టచివరికి వారి గాలానికి చిక్కింది భానుమతి. ఆ అమ్మాయికి తల్లీ, తండ్రీ లేరనీ, పినతండ్రి గార్డియన్ అనీ తెలిసి, ఆయన దగ్గరికి హుటాహుటిన వెళ్ళారు. ఆయన పేరు సీతారామయ్య. వీరిని చూడగానే మొట్టమొదట 'మా అమ్మాయికి పెళ్ళిచేసే ఉద్దేశ్యంలే'దన్నాడు. 'ఆ విషయం మా అబ్బాయిని చూశాక మీ అమ్మాయి నిర్ణయించుకుంటుం' దన్నారు వీళ్ళు. తర్వాత ఆ అమ్మాయికి 'పిచ్చి' అని చెప్పాడు. అయితే అయిందన్నారు. ఆ తర్వాత ఆ అమ్మాయికి 'బొమ్మల పిచ్చి' అనీ, శాంతినికేతనం వదిలి రాదనీ చెప్పాడు. మరేం ఫర్వాలేదన్నాడు పరంధామయ్య. కోపం వచ్చింది సీతారామయ్యకి. చిట్టచివరికి ఒళ్ళు మండి, 'అసలు మా అమ్మాయికి పెళ్ళి చేయం పొమ్మ' న్నాడు. భానుమతికి గార్డియన్‌గా ఉన్నంతకాలం అతనికి నెలనెలా సొమ్ము వస్తుంది. అది పోతుందని ఆయనబాధ. చిట్టచివరికి పరంధామయ్యగారూ, సీతారామయ్యగారూ ఒక ఒప్పందానికి వచ్చారు-సీతారామయ్య గారికో పది హేను వేలు ఇచ్చేటట్టుగా. లక్షా యాభై వేల కట్నమూ, మిగిలిన ఆస్తీ కృష్ణ పేర వ్రాసి ఇస్తానని పూచీ ఇచ్చాడు సీతారామయ్య. అమ్మాయి ఒప్పుకుంటుందా అన్న సందేహం కలిగింది పరంధామయ్య ప్రభృతులకి. శాంతినికేతన్ విడిచి రాకుండా ఉండే షరతుకు తప్పకుండా ఒప్పుకుంటుందనీ, అబ్బాయి నచ్చకపోతే తానేం చెయ్యలేననీ చెప్పాడు సీతారామయ్య. ఆ విషయం గురించి ఏమీ బెంగపెట్టుకో వద్దని హామీ ఇచ్చారు. కృష్ణమీద వారి కంత గట్టి నమ్మకం మరి.

విజయగర్వంతో ఇంటికి తిరిగి వచ్చి వివరాలు చెప్పేసరికి కృష్ణ తల్లి ఏడ్చింది- 'నా కొడుక్కి పిచ్చిదాన్ని చేసి, వాడి బతుకు గంగపాలు చేస్తారా' అని. 'నీ కొడుక్కి ఏమీ బాధ లేదు. ఆ కోడలు అక్కడే ఉంటుంది. కావలిస్తే ఇంట్లో మరో కోడ లుంటుందిగా' అన్నాడు పరంధామయ్య సగర్వంగా. ఈ సూచన కూడా అందరికీ నచ్చింది. ఒకే దెబ్బకు రెండు పిట్టలు. శ్యామలా, ఆమె తల్లి గుండెలు కుదుటబడ్డాయి. 'గుడ్డిలో మెల్ల' అనుకుంది శ్యామల. గత్యంతరం లేక ఊరుకుంది కృష్ణ తల్లి.

తనకు వేరే సంబంధం చూశారనేసరికి ఆశ్చర్యపడ్డాడు కృష్ణ. ఏదో విధంగా సంతోషించాడుకూడా. మేనరికం చేసుకోటం అతనికి ఎంత మాత్రం ఇష్టం లేదు. కానీ తనకు ఈ సంబంధం కట్నం కోసం చూశారని తెలిసి బాధపడ్డాడు. ఏమన్నా అంటే తనని చదివించామని అంటారు. గత్యంతరం లేక పెళ్ళి చూపులకి వెళ్ళాడు. భానుమతి అతనితో సాధ్యమయినంత క్లుప్తంగా మాట్లాడి చిట్టచివర ఒక ప్రశ్న వేసింది.

''నాకు ఆర్ట్ అంటే చాలా ఇష్టం. ఈ పెళ్ళి కేవలం మా నాన్న విల్లులో వ్రాసిన ప్రకారం నాకు మైనర్ తీరిన సంవత్సరంలోగా చేసుకవాలి కాబట్టి చేసుకుంటున్నాను. పెళ్ళయిన తరవాత కూడా నేను శాంతినికేతన్‌లో ఉండడానికి మీరు అభ్యంతరం చెప్పరు కదూ?''

ఆశ్చర్యాన్ని అణుచుకున్నాడు కృష్ణ. ఆమె వెనుక కనిపిస్తున్న కట్నం రేటుకి కారణం అర్థమయింది. పెళ్ళయినాక ఏ మగవాడూ భార్య దూరంగా ఉండడాన్ని సహించడు. కాబట్టి ఆమె కోరిక నెరవేరాలంటే అది డబ్బుతోనే సాధ్యం మరి. భానుమతి అందమూ, ఇంటిపరిస్థితులూ అతణ్ణి 'అలాగే' అని పలికించ గలిగాయి. పరంధామయ్యగారి అదృష్టం ఏమిటంటే, భానుమతికి కృష్ణ నచ్చాడు. 'ఆ పిల్ల పిచ్చిదిరా.' అని తల్లి చెబితే నవ్వుకున్నాడు కృష్ణ. వయసులో ఉండే పిల్ల ఏకాంతాన్ని కోరుకుంటే పిచ్చిదానిలా కాక ఎలా కనపడుతుంది మరి!

కృష్ణ, భానుమతుల పెళ్ళి అయిపోయింది. పెళ్ళిలో శాస్త్రాలూ, మూఢాచారాలూ పాటించని భాను మిగతా వారందరి కంటికీ పిచ్చిదానిలాగే కనపడింది. ఆ వాతావరణం భరించ లేక వారానికే పారిపోయింది శాంతినికేతన్‌కి.

'అమ్మయ్య' అనుకున్నారు ఇంట్లో వారంతా. పరంధామయ్య తేరుకున్నాడు. కూతుర్నీ, మనుమరాల్నీ దగ్గరికి పిలిచి ధైర్యం చెప్పారు. శ్యామలని కృష్ణతో ఎప్పటిలాగానే చనువుగా మసలుతూ ఉండమనికూడా చెప్పారు. సంవత్సరం తిరక్కుండా శ్యామల పెళ్ళి కృష్ణతో జరిపించాలనని హామీ ఇచ్చారు.

అంతా బాగానే ఉంది కానీ వచ్చిన చిక్కేమిటంటే, మూణ్ణెల్లకో, ఆర్నెల్లకో




మనస్సుకు నచ్చిన సువాసనలు వెదజల్లు
ఎల్లట్ రోచాస్ ప్రైవేటు లిమిటెడ్
మద్రాసు 600 034
CROWN/MR/198

రాసుకున్న ఫోనులో నెంబర్లకే తిరిగి రాసటం. ఒక్కడు మూడు రోజులు ... పెళ్ళి ...లాంది వారు ఊపిరి పీల్చుకుంటూండగానే నెలకే తిరిగివచ్చింది.

## కాంతి కవిత

### డా॥ సి. నారాయణరెడ్డి

వట్టి మట్టి ముద్దకు జీ
వకళలు ప్రసాదించిన
సృష్టికర్త ఊహల్లో
ఎంత కవిత; వింత కవిత.

తూరుపు ముంగిట కుంకుమ
తోరణాలు కైసేసిన
ఇనుని బిగువు చేతుల్లో
ఎంత కవిత; కాంతి కవిత.

చీకటిలో ఆకాశం
వాకిటిలో రజనీ రమణి
రచియించిన ముగ్గుల్లో
రవల కవిత; ధవళ కవిత.

కవితా స్పర్శనం లేని
జీవనం పరిమళ రహితం.
కవితా దర్శనం లేని
భువనం శూన్యతాహతం.

వెదురులోన వీవెనొల్లు
మృదుల రాగమాలికలు?
రాలలోన పూవొల్లు
రమ్య శిల్ప వల్లికలు?
పాలరాతి గోరీలో
ప్రాణకళలు నింపి రెవరు?
పాడుపడిన గుహలో అ
ప్సరాంగనల నిలిపి రెవరు?

ఊహకేది మూలరక్తి?
రక్తికేది జీవశక్తి?
ఒక సుందర సంస్పందన
ఒక రసైక పరికల్పన.

అది కవితాత్మకు భూమిక.
అది విశ్వాత్మకు వాహిక.
ఆ కవితయె విపుల విశ్వ
మంటిటికీ మాతృ భాష.

(-కొత్త కావ్యం
'భూమిక' నుండి)

తిరిగి అందరి గుండెలూ చల్లబడ్డాయి. శ్యామల పితకుత లాడింది ఉక్రోషంగా. "ఈ సారి వారం ఉండి వెళ్ళింది. ఎంత పిచ్చిదైతే మాత్రం మొగుడి కోసం రాపడిసించే కదా.' అని బుగ్గలు నొక్కు-కున్నారు ఇంట్లో ఆడవాళ్ళు. ఈ సారి నెల దాటినా రాకపోయేసరికి 'జన్మయ్యా' అనుకున్నారు. కానీ మలో పదునైదవ రోజుకే వచ్చేసింది. భాను రాకని ఆ ఇంట్లో మనఃస్ఫూర్తిగా సంతోషించేది ఆమె అత్తగారే. అందుకే ఈ సారి బయలుదేరుతూంటే 'ఇక్కడే ఉండిపోరాదటమ్మా. ఇలా రావడం, పోవడం ఎందుకు' అని బతిమిలాడింది. వినలేదు భాను.

భాను రాకని ఇంట్లో అందరూ తీవ్రంగా గర్హించడానికి కారణం ఉంది. ఆమె తెచ్చిన కట్నంతో అప్పులు తీర్చుకుని సుబ్బచప్పుడు కాకుండా బతుకుతున్నామని భాను గ్రహిస్తే ఆమె దృష్టిలో చులకనై పోతామని వారి భయం.

తిరిగి మూడు నెలలకి వచ్చిన భాను రెండు రోజులుండి వెళ్ళిపోయింది. అకస్మాత్తుగా వారం తిరక్కుండా రావడం అందరికీ ఆశ్చర్యం కలిగించిన విషయం. వెళ్ళేటప్పుడు ఇక ఆర్నెల్లకు కానీ రానని ఆమె ఖచ్చితంగా చెప్పింది. ఇక ఇంట్లోనే శాశ్వతంగా ఉండిపోతుందేమో నని భయపడ సాగారంతా. శ్యామల పెళ్ళి కృష్ణకి ఎలాగైనా పెళ్ళి చేయాలని పరంధామయ్య గారు అనుకుంటుంటే మధ్యలో పానకంలో పుడకలా వచ్చి పడింది భాను.

* * *

తలుపు తోసుకొని లోపలికి వచ్చిన కృష్ణ, మంచం మీద బోర్లా పడుకున్న భానుని చూసి ముందు తెల్లబోయి తరవాత ఈల వేశాడు. ఇంట్లో ఎవరూ చెప్పలేదతనికి భాను వచ్చిన విషయం.

"ఎప్పుడు రావడం, మేడమ్?" నవ్వుతూ అడిగాడు.

భాను పలకలేదు. కదల్లేదు.

"నా బొమ్మ పూర్తయిందా?"

విసురుగా లేచింది భాను.

"పూర్తి చేశాను. చాలా బాగా వచ్చింది. కానీ మీరు ఉన్నది ఉన్నట్టుగా రావాలన్నారు కదా! అందుకే చింపేశాను."

పకపకా నవ్వాడు కృష్ణ.

"ఉన్నది ఉన్నట్టుగా ఎవరూ గీయలేరు, మేడమ్. ఓడిపోయానని ఒప్పుకో"

"చస్తే ఒప్పుకోను. ఎలా రాదో చూస్తాను. ఇక్కణ్ణించి కదలకుండా ప్రతి రోజూ మీ బొమ్మే గీస్తుంటాను.





# నోటి దుర్వాసనను ఆపండి... కోల్గేట్ డెంటల్ క్రీమ్‌తో దంతక్షయాన్ని ఎదుర్కోండి

ప్రతిసారీ భోజనం చేసిన తర్వాత, కోల్గేట్‌తో మీ పళ్ళను తోముకోండి. కోల్గేట్, ప్రపంచమంతటా దంతవైద్యులు సిఫారసు చేసే తీరులో మీకు రక్షణ సమకూరుస్తుంది.

మీ పళ్ళలో మిగిలిపోయే ఆహారపు అణువులలో బాక్టీరియా పెరుగుతుంది అవి ముందు నోటి దుర్వాసన, ఆపైన బాధాకరమైన దంతక్షయాన్ని కలిగిస్తాయి

అందుకే మరి ఎప్పుడూ భోజనంకాగానే కోల్గేట్‌తో తోముకోవడం సరైన మార్గం. అది మీ శ్వాసను తాజాగా రూపొందించేందుకు, పళ్ళను తెల్లగా మెరిసేలా చేసేందుకు, దంతక్షయాన్ని ఎదిరించేందుకు అమోఘమైనదని రుజువయింది.

కోల్గేట్ యొక్క నమ్మకమైన మూత్రీకరణ ఎలా పనిచేస్తుందంటే..



| | | |
|---|---|---|
| మీ పళ్ళలో ఇరుక్కుపోయిన ఆహారపు అణువులలో దుర్వాసన, దంతక్షయాన్ని కలిగించే బాక్టీరియా పెరుగుతుంది. | కోల్గేట్ యొక్క సాటిలేని వర్యగల నురుగు బాగా లోపలికిచేరి హానికరమైన ఆహారపు అణువులనూ బాక్టీరియాను తొలగిస్తుంది. | ఫలితం: ఆకర్షణీయమైన తెల్లని పళ్ళు, శ్వాస తాజాగా ఉందన్న నమ్మకం, దంతక్షయంనుండి రక్షణ. |

హాయినిగొల్పే, తాజా శ్వాసకోసం, పళ్ళను తెల్లగా రూపొందించేందుకు ప్రపంచంలో ఎక్కువమంది, మరే ఇతర టూత్‌పేస్ట్ కన్న ఎక్కువగా కోల్గేట్‌నే కొంటూఉంటారు!




ఒక్క దంతవైద్యులు మాత్రమే దీనికన్న మేలైన దంతరక్షణ సమకూర్చగలరు

DCG.63 1

విగాకువచ్చే బొమ్మగీసేవరకూ కదలను.'' కోపంగా అంది భానుమతి.

''మరి నీ శాంతినికేతనం?''

''తరవాత దానిసంగతి ఆలోచిస్తాను.'' మనసులో నవ్వుకున్నాడు కృష్ణ. ఎలాగోలా భానుమతిని రప్పించ గలిగాడు. ఇక ఇక్కడే కొన్ని నెలలు ఉండగలిగితే ఆ తరవాత ఆమె వెళ్ళలేదని, వెళ్ళకుండ ఆపగలిగే శక్తి తన కుందని తెలుసు కృష్ణకి.

భాను రాకపోకలకి కారణం కృష్ణ అని ఇంట్లో ఎవరికీ తెలియకపోవటం ఆశ్చర్యం కలిగించే విషయమే. పెళ్ళయాక ఆమెని గురించి కొన్ని విషయాలు తెలుసుకున్నాడు కృష్ణ. నిజంగా భానుకి చిత్రలేఖనం అంటే పిచ్చి. ఒంటరిగా, ఏకాంతంగా ప్రశాంత వాతావరణంలో ఉండటం ఆమెకి చాలా ఇష్టం. మరొక గుణం ఉంది ఆమెలో — అనుకున్నది. ఏదైనా సరే సాధించటం.


ఈ 'క్లూ' ఆధారంగా తన బొమ్మ గీయమని అడిగాడు భామని. వారానికంతా గీసి పంపింది. కృష్ణ ఆ బొమ్మ చూసి ఆశ్చర్యపోయాడు. స్పష్టంగా తన పోలికలు కనబడుతున్నాయి.అయినా ఏమీ బాగాలేదని ఉత్తరం రాశాడు. భాను మరి రెండు చిత్రాలు గీసి పంపింది. అవికూడా బాగా లేవని వ్రాశాడు. భాను వచ్చింది, ఎందుకు నచ్చలేదో కనుక్కోడానికి.

''చిత్రలేఖనంలో నీ కుండే ప్రవేశం ఇంతేనా.'' అని ఎగతాళి చేశాడు. భానుకు కోపం వచ్చింది. అతని ఫోటో ఒకటి తీసుకొని వెళ్ళి ట్రై చేసింది. మొహమూర్తులా అలాగే దింప గలిగినా, పెదవులపై చిరునవ్వు లేదని, కళ్ళలో మెరుపు లేదని వంక పెట్టాడు కృష్ణ. విసిగిపోయిన భాను మూడు నెలల వరకూ ఏ బొమ్మా గీయలేదు. తిరిగి అతని దగ్గరకు వచ్చింది.

''నా బొమ్మ గీయలేనని ఒప్పుకో'' అన్నాడు ఛాలెంజి చేస్తున్నట్లు.

ఉక్రోషం ముంచు కొచ్చింది భానుకి. అతణ్ణి కదలకుండా కూర్చోబెట్టి, స్కెచ్ గీసింది. దానిని పూర్తి చేసి వారం లోపల పంపిస్తానని చెప్పి వెళ్ళింది. వెళ్ళే ముందు ఒక షరతు పెట్టాడు కృష్ణ. ఆ బొమ్మ సరిగ్గా రాకపోతే ఓడిపోయానని ఒప్పుకోవాలని, అలా జరగని పక్షంలో తన దగ్గరకు తిరిగి వచ్చి తనకు నచ్చ గలిగే బొమ్మ గీయాలని. ఆ షరతుకు భాను ఒప్పుకుంది.

భాను దురదృష్టం కొద్దీ ఆ బొమ్మ చెడిపోయింది. ఓడిపోయానని చెప్పి,





శాంతినికేతనంలోనే ఉండడానికి ఆత్మాభిమానం అడ్డొచ్చింది. తిరిగి అతని బొమ్మ గీయడానికి అతని దగ్గరకు వచ్చేసింది.

* * *

చిత్రలేఖనం అంటే వచ్చే పిచ్చి అనీ, మొగుణ్ణైనా వదులుకుంటుంది కానీ బొమ్మలు గీయటం వదులుకోదనీ సీతారామయ్య గారిచ్చిన హామీ గాలికి కొట్టుకుపోగా, ఆ పల్లెటూళ్ళో, ఆ ఇంట్లో అందరి మధ్యా భాను శాశ్వతంగా ఉండిపోతుందని తెలుసుకున్న ఆ ఇంట్లోని వారంతా నిర్విణ్ణులై పోయారు.

కేవలం ఒక చిత్రం కోసం తన ఆదర్శాలు, కల లన్నిటినీ భాను త్యాగం చేయగలిగిందని నిజంగా వారికి తెలియకపోవటం ఎంత చిత్రం! *



# కీలికా లహరి

## డాక్టర్ దాశరథి

పయోదాల పల్లకి లెక్క
పవన వీచికల వల్లకీ తంత్రులు నొక్కి
నీలి ఆకసంలో చుక్కల పాటలు పాడుకునే వాడికి
నేల మీద వేల దివ్వెల మాటలు వినబడే సరికి
దిగివచ్చాడు దివి నుంచి; చూచాడు భువిని
తిలకించాడు తిమిరంలో కళకళలాడే చెలిని

ఒయ్యారంగా పైట చెంగు నడుమున బిగించి
ఒంపు సొంపులతో ప్రమిదలను వెలిగించి
ఆ వెలుగులో వెలిగే పెదవుల గులాబీలతో
అమావాస్యా నిశావనసీమను అలంకరించి
మనసులను పులకింపజేసిన భామిని
మార్గశీర్షహిమ పాతంలో ఆ ముని
ప్రాణంలేని 'నెబులా' కోసం ప్రాకులాడటం దండగ
ప్రణయం కురిసే అట్టహాసం పంచుకోవడం పండగ
కుజబుధాది శూన్య గ్రహాలలో ఏముంది?
శక్రచాపాల్లాంటి దీపావళి గృహాల్లో సొగసుంది
జీవంలేని చంద్రబింబం యెవరికి కావాలి?
బ్రతుకు దివ్వెలు వెలిగించే చంద్రముఖి నవ్వులు కావాలి! ★